ಒಟ್ಟು ಪ್ರಶ್ನೆಗಳ ಸಂಖ್ಯೆ : 26 ] [ ಒಟ್ಟು ಮುದ್ರಿತ ಪುಟಗಳ ಸಂಖ್ಯೆ : 4
Total No. of Questions : 26 ] [ Total No. of Printed Pages : 4

**ಸಂಕೇತ ಸಂಖ್ಯೆ : 318-L (RS)**
**Code No. : 318-L (RS)**

# ಡಿ.ಎಲ್.ಎಡ್. ಪ್ರಥಮ ವರ್ಷ
# D.El.Ed. FIRST YEAR
# ಕಲಿಕೆಯನ್ನು ಅನುಕೂಲಿಸುವುದು (ಕಿ.ಪ್ರಾ.ಶಾ.) — ಪರಿಸರ ಅಧ್ಯಯನ
## FACILITATING LEARNING ( LPS ) — ENVIRONMENTAL STUDIES

(ತೆಲುಗು ಭಾಷಾಂತರ)
(Telugu Versions)

**(ಪರಿಷ್ಕೃತ ಪಠ್ಯವಸ್ತು)**
**(Revised Syllabus)**

ದಿನಾಂಕ : 08. 01. 2020 ]
Date : 08. 01. 2020 ]

ಸಮಯ : ಬೆಳಗ್ಗೆ 10.00 ರಿಂದ ಮಧ್ಯಾಹ್ನ 1.00 ರವರೆಗೆ ] [ ಗರಿಷ್ಠ ಅಂಕಗಳು : 60
Time : 10.00 A.M. to 1.00 P.M. ] [ Max. Marks : 60

*ಅಭ್ಯರ್ಥಿಯ ನೋಂದಣಿ ಸಂಖ್ಯೆ*
*Register Number of the Candidate*

### భాగము - I

కింది ప్రతి ప్రశ్నకు నాలుగు పర్యాయ జవాబులివ్వడమైనది. ఏదేని సరైన ఒక జవాబును మాత్రం ఎన్నుకుని రాయండి. ప్రశ్నలన్నియూ తప్పనిసరి : 10 × 1 = 10

1. బాల్యంలో శిశువు తన దైనందిన పరిసరంతో ప్రతిక్రియించెడి నైపుణ్యాన్ని పెంపొందించుకొను క్షేత్రం

   (A) జ్ఞాన సంబంధితమైన (B) సంరక్షణ
   (C) అవలంబితం (D) శారీరిక

2. శిశువు యొక్క ప్రపంచపు అవగాహన ఎక్కడ నుండి ప్రారంభమగును ?

   (A) ఇల్లు (B) కుటుంబం
   (C) పరిసరం (D) దేహం

3. భారతదేశంలో విద్యాపరిశోధన మరియు తర్ఫీదును సమకూర్చుటలో అగ్రస్థానంలోగల విద్యాసంస్థ

   (A) DSERT (B) NCTE
   (C) NCERT (D) NCF

4. జెవిక సంపన్మూలానికి ఒక ఉదాహరణ

(A) నీరు (B) నేలబొగ్గు

(C) గాలి (D) ఇనుము

5. మానవుని శారీరిక ఎదుగుదలలో ఇది ప్రముఖ పాత్ర వహిస్తుంది

(A) వంశపారంపర్యం (B) ఆర్థిక స్థితి

(C) విద్య (D) కుటుంబం

6. సాంస్కృతిక సన్నివేశంలో నీటి ఉపయోగం

(A) వ్యవసాయం (B) పరిశ్రమ

(C) మానవుని వ్యక్తిగతం (D) ఇవన్నియూ

7. వార్తాపత్రిక లేఖనం ద్వారా గడించిన వివరాన్ని - పరిసర అధ్యయనపు తరగతిలో నిర్వహించుటకు మరింత సరెన క్రమం

(A) కథా విధానం (B) ఉపన్యాస విధానం

(C) చర్చా విధానం (D) ప్రదర్శనా విధానం

8. పరిసర అధ్యయనం యొక్క బోధనాభ్యాస సన్నివేశంలో అభ్యసనాన్ని అలవరచుకోడానికి మరింత ప్రాముఖ్యత గల దశ

(A) లీనమగుట (B) విస్తరణ

(C) వివరణ (D) మూల్యాంకనం

9. ఎటువంట విటమినులు గల ఆహారం సేవించుట వలన కంట దృష్టి సామర్థ్యం మెరగవుతుంది ?

(A) విటమిను 'బి' (B) విటమిను 'సి'

(C) విటమిను 'ఎ' (D) విటమిను 'డి'

10. విషయ సూచిక, ప్రముఖ పదాలు మరియు సారాంశాలు గల భారతదేశ మరియు దక్షిణ ఆసియా పరిసరీయ విషయాల క్లిప్పింగులు గల ఒక మాసిక గ్రంథం సంగ్రహం

(A) గ్రీన్ ఫెల్ (B) హార్గ్ బిల్

(C) డాన్ టు ఎర్త్ (D) ఇండియా క్వాటర్లి

## భాగము - II

కింది ఏవేని ఐదు ప్రశ్నలకు జవాబును క్లుప్తంగా అరపేజీకి మించకుండ రాయండి : $5 \times 2 = 10$

11. చిరు ప్రాయం అభ్యసనార్థి యొక్క నాలుగు లక్షణాలను తెల్పండి.

12. శిశువు బాల్యావస్థ ఎదుగుదల యొక్క ఐదు క్షేత్రాలను రాసి, ఏవేని *రెండింటిని* సంక్షిప్తంగా వివరించండి.

13. జాతీయ విద్యాప్రణాళిక చట్రం పరిసరం మరియు పిల్లల అభ్యసనా అంశాలకు సంబంధించినట్లు ఎక్కువ ప్రాముఖ్యత నిచ్చిన ఏవేని నాలుగు అంశాలను రాయండి.

14. పరిసరంలోని సజీవ మరియు నిర్జీవ వస్తువులకు గల ఏవేని నాలుగు తేడాలను రాయండి.

15. పరిసర అధ్యయమును బోధించునపుడు అధ్యాపకులు ఎదురించెడి నాలుగు సవాళ్ళను పట్టీ చేయండి.

16. పరిసర అధ్యయనంలో సందర్భోచిత అభ్యసనంయొక్క రెండు ప్రయోజనాలను రాయండి.

17. అనుభవాత్మక అభ్యసనను సమకూర్చు నాలుగు మార్గోపాయాలను రాయండి.

18. పరిసర అధ్యయనానికి సంబంధించినట్లు బయలు ప్రదేశపు కృత్యాలకు రెండు బహుళ ఎన్నిక ప్రశ్నను రచించండి.

## భాగము - III

కింది వాటిలో ప్రతి ప్రశ్నకు మరొక పర్యాయ ప్రశ్న ఇవ్వబడింది. వాటిలో ఏదేని ఒకదానికి **(a)** లేదా **(b)** కి మాత్రం జవాబు రాయండి. జవాబు ఒక పేజీకి మించరాదు : 8 × 5 = 40

19. a) శిశువు ఎదుగుదలపై పరిణామం కల్గించెడి పరిసరపు ప్రముఖ ఐదు అంశాలను సంక్షిప్తంగా వివరించండి.

*లేదా*

b) పరిసరంలో జైవిక మరియు అజైవిక అంశాల పరస్పరావలంబనం గూర్చి వివరించండి.

20. a) ఆవాసం అనగానేమి ? జీవియొక్క వికాసం మరియు అభివృద్ధిలో ఆవాసస్థలం యొక్క ప్రాముఖ్యతను వివరించండి.

*లేదా*

b) జాతీయ విద్యాప్రణాళికా చట్రం ( NCF ) 2005 ఆధారిత NCERT పరిసర అధ్యయన పాఠ్యాంశాల అభ్యసనంయొక్క ప్రముఖ ఐదు ఉద్దేశాలను పట్టీచేయండి.

21. a) పరిసర అధ్యయనం ఆధారంగాగల జాతీయ విద్యాప్రణాళికా చట్రం ( NCF ) 2005 యొక్క ఐదు మార్గదర్శక సూత్రాలను (తత్వాలను) రాసి, ఒకదానిని వివరించండి.

*లేదా*

b) పరిసర అధ్యయన బోధనద్వారా విద్యార్థులలో సౌందర్యప్రజ్ఞ సామర్థ్యాలను ఎలా పెంపొందించగలరు ? విశ్లేషించండి.

22. a) పరిసర అధ్యయనాన్ని తరగతి లోపల నేర్పుటకు ఐదు కృత్యాలను సంక్షిప్తంగా వివరించండి.

లేదా

b) మీ పాఠశాల చుట్టూ చెత్తలేకుండా చేయడానికి మీ రూపించెడి ఏవేని ఐదు కృత్యాలను వివరించండి.

23. a) ప్రాథమిక తరగతిలో పరిసర అధ్యయనాన్ని బోధించుటకు కథా పద్ధతి అత్యంత మెరుగైనది. ఎందువలన ?

లేదా

b) ద్విదళ మొక్క చిత్రాన్ని గీచి, కనీసం ఐదు భాగాలను గుర్తించండి. అ భాగాల ప్రాముఖ్యత ఏమిటి ?

24. a) పరిసర అధ్యయనం బోధనలో ప్రకృతిని ఒక వనరుగా ఎలా ఉపయోగించుకుంటారు ?

లేదా

b) ప్రాథమిక పాఠశాల పరిసర అధ్యయనం బోధించెడి ఉపాధ్యాయుడిగా మీరు బోధనాభ్యాస పరికరాలను ఎలా అభివృద్ధి చేయగలరు ?

25. a) 'వ్యవసాయ దశలు' అను పాఠాన్ని నేర్పునపుడు మీరు విద్యార్థులకు ప్రత్యక్ష అనుభవాన్ని ఎలా సృష్టించగలరు. అన్వయించుకోండి.

లేదా

b) క్షేత్ర పర్యటన సందర్భంలో సస్యాల అధ్యయనాన్ని ఎలా చేపట్టేగలరు ?

26. a) "అనుభవాత్మక అభ్యసనను రూపించునపుడు మరియు బోదించుటలో చాలా అవకాశాలున్నాయి" అనుటను మూల్యాంకనంచేయండి.

లేదా

b) పరిసర అధ్యయనం అభ్యసనా ప్రక్రియలో నిరంతర మరియు సమగ్ర మూల్యాంకనం ఉపయోగించుట ఉత్తమం పరిశీలించండి.